# అల్ఫా టీ స్టాల్ -ఓ మానవీయ హత్య

కాశీభట్ల వేణుగోపాల్



**ఆకాశంలోకి చూశా...**

**ఆకాశం: కూడా నాలోకి లోలోప ల్కి చూసింది...**

**అక్కడ ఆకాశంలో అక్కడెక్కడో ఓ మేఘమ్ముక్క... కావేరి మొహంలాంటి ముక్క... నేనద్దం... నాకళ్లద్దాలు... అద్దాల కళ్లకీ కళ్లద్దాలకీ యెంత శూన్యం మధ్యలో... నా అద్దాల కళ్లద్దాల్లో కావేరి బొమ్మనమాట.**

ఆకాశంలో... లోకి చూసా

ఆకాశం నాలో... లో... లోకి చూసింది, కావేరి బొమ్మతోపాటు మేఘమ్ముక్క కరిగిపోయింది... ఆకాశం శూన్యం...

కావేరింకా రాలేదు... కాలం శూన్యం... ఎప్పటికొచ్చేను నా కావేరి... కవీ,ప్స్ కాలం శూన్యం... శూన్యమాన కాలం భలే... భలె భలే...

ఆ... ఆహ్ వచ్చేసా... ఆల్ఫా టీ స్టాల్... అను సముద్రమొడ్డుకొచ్చేసా... ఓ ద్వీపం ఒడ్డున కూచున్నా...

కావేరీ నిరీక్షణని కప్పుకుని... తెరిచున్న కళ్లు మూసుకుని... కవీ నిరీక్షణ కవీక్షణ... బాంది...

"సమోసాల పల్లె పాసి కంపుగొడ్తలే... బాఢ్‌కావ్ కొడుకు మల్ల పైసల్ పైసలే బరాబర్ దొబ్బుడు"

"ఏయ్ చార్ చాయ్ మలైకే జల్దీ"

"ఏయ్ తంబీ, ఎప్పట్సుంది కూసున్నం జర జల్దియ్య రాదు?"

"ప్రూదో హాజ్బీన్ హ్యుమిలియేటెడ్ బై మార్క్సు.. హావ్యూ రెడ్డిజ్ ఫిలాసఫీ ఆఫ్ పావర్టీ?"

"మార్క్సిస్టులకి ప్రూదో పనికిరాడండీ... వ్యవ సాయ కూలీలూ వృత్తిపని వాళ్ల ద్వారా విప్లవమేమిటి మరీ చోద్యమంటారు"

నా కవీక్షణ మధ్యలో ఎవరు వీళ్లంతా... వెళ్తున్న బాయ్ చొక్కా పట్టుకు నాపి "టీ" అన్నా...

మళ్లీ కవీక్షణ... 'చాయ్'

నాలుక చుర్రుమంది... గుర్రుగా టీ కప్పున్చూసా...

నంగనాచిలా నా తప్పేంలేదండి టీకప్... చేతికున్న శనిగ్రహం చంద్రుడిలోకి చూసా... శూన్యమాన కాలం అయిదున్నరే... యింకో పావుగంటంతే...

మధ్యాహ్నాం ఫోన్... "ఆల్ఫా... ఫైవ్ ఫార్టీ ఫైవ్ షార్ప్" కవి; గ్రాహంబెల్ కి థేంక్స్... కానీ ఇప్పుడే దేశంలో శాంపిత్రోదాకి థేంక్స్...

కవీ, కవీ, వెరెదిల్మే... యింకా రాదే...

బిర్యానీ ఘుమఘుమ... ఆకలికి శూన్యమాన కాలం శూన్యం కదా...

బిర్యానీ మై ఫుట్... యా... యా... చికెన్లెగ్స్...

"ఎప్పుడూ తిండీతిండీ అన్చచ్చిపోతావెందుకూ... పెళ్లి తర్వాత నేను ద్యోగంమానను రోజుకోమాటే వంట... నీ తిండిఛావు నువ్వు ఛావాల్సిందే"

"నా అసలాకలి నీకు తెలీదు కవీ,"

"నీకే కాదోయ్ నాకూ వున్నాయ్ ఆకళ్లు టవోల్టాతో పడుకోవాలనుంది. ఇంకా డెబొనేర్కి అప్పుడు బోడెరిక్ లాగా ఫోజులివ్వాలనుందీ... ఇంకా షాంపేన్ షవర్లో నగ్నంగా తడవాలనుంది"

"యూ ఆరె డీమెన్"

"చూసావా ఉమన్‌కీ డీమెన్‌కీ దగ్గిర సంబంధముంది కాబట్టి ఒళ్లు దగ్గరుంచుకో"

ఇంకారాదే... శని చంద్రుడి బంగారంగద్దంలో ఆరైంది.

హా వచ్చేసింది... జీన్స్ వైట్ కుర్తా భుజానికి సంచీ మందార ముఖం వెనకాల ఎండకి పారదర్శ కంగా ఎడమ చెవి... నా మఖ్మల్ పూవొచ్చేసింది... షర్ట్ స్లీవ్ గట్టిగా పట్టు కుని-

"సెల్ ఆఫ్ చేసావా?" (పోలోగ్‌లేమీ ఎప్పుడూ వుండవు...)

లేదే జేబిలోంచీ సెల్ తీసా... కనెక్టింగ్ పీపుల్ నాకియా... బ్యాటరీ డెడ్ "మే సారీ కవీ ఇట్...."

"లే గెటప్ వాసంతి ఎటెంప్టెడ్ సూయిసైడ్... క్రిటికల్" లాగి నుంచోబెట్టింది. బిల్ పేచేసి బైటి కొస్తూ మూల టేబుల్ దగ్గర్నించీ వచ్చిన శబ్దానికి కొద్దిగా ఆగా...

"ఏయ్ మస్తున్నదిలే... డెలిషస్ లుకింగ్... కసక్...మ్మ...మ్...మ్"

"పద యిక్కడ గొడవొద్దు కమాన్" పరుగులాంటి పసందు... పనస... పాలమీగడ... తేనె... జాలిలేదే దేహమా నీకు క్రూరదేహమా నా గుర్రంమీదకి దూకా... కావేరి కైనటిక్ అప్పటికే ముందుంది.

** ** **

హాస్పిటల్ ఫసాడ్ మేఘావృత ఆకాశం... ముందు మాముందుకొచ్చిన వానమబ్బు లెనిన్....

కావేరి లెనిన్ చెయ్యి పట్టుకుని "యెలావుంది?"

"రికవరింగ్... కావేరీ యెందుకింత దుర్మార్గమీ ప్రపంచంలో... యెన్ని చీకటి ప్రణాళికలు... యెంత కుతంత్రం... వాసు అయ్ కాంట్ లివ్ వితౌట్ హర్..." మేఘం వర్షించింది.

లోపల కరుగుతూన్న కొవ్వొత్తుల్లోకి కరిగిపోయింది కావేరి.

అన్ని కొవ్వొత్తులూ ఎర్రగా వెలుగుతున్నయ్...

ఎలా ఏమైందని ఎవ్వర్నీ అడగక్కర్లేదు... అక్కడందరికీ తెలుసు... ఈ మధ్య లెనిన్నీ వాసంతినీ ఓ చిరు చీకటి సాయంత్రం ఖాకీ తుఫాను చుట్టేసింది.

చుట్టు చుట్టేసింది... సరదా కదా ఖాకీగాలి తుఫానుగా మారడం... ఆ ఖాకీ తుఫాను సుడిలో చిక్కుపడిపోయి వాసంతి చిరిగిపోయుంటుంది. పిచ్చిది రాలిపోడానికి సిద్ధపడిపోయింది.

** ** **

'మీ గదిలో పుస్తకాలు ఎర్రగా వున్నాయి... అవునా కాదా...'

'మీ గదిలో ఫ్యాన్ తిరిగితే ఎర్ర సుడిగాలి రేగుతుంది... అవునా కాదా...'

'మీరిద్దరూ అవివాహితులైనా కలిసే వుంటున్నారు... అవునా కాదా...'

'మొన్న బుధవారం మీరు తిన్న అన్నం ఎర్రగా వుంది... అవునా కాదా...'

'అటుపోయిన ఆదివారం రాత్రి మీరు పాటలు పాడిన నాట్యమండలి... ఫలానా ఫలానా... అది ఎర్రగా వుంటుంది... అవునా కాదా...'

'పదిరోజుల క్రితం మీ యింట్లో చీకట్లోకి ఓ వ్యక్తి వచ్చింతర్వాత మీరు వాడితో కల్సి ఎర్రటి గుసగుసలు ఆడారు... అవునా కాదా...'

'మీరు ప్రతిరోజూ ఉదయం లేపగానే ఎర్రటి సూర్యుణ్ణి చూట్టానికి ఇష్టపడ్తారు... అవునా కాదా...'

'పోయిన్నెల ఫలానా తారీఖున మీరు ఆ ఎర్రటి అడవిలోకి వెళ్లారు అవునా కాదా...'

"ఇవే ప్రశ్నలు అటుదిటుగా యిటుదటుగా మళ్లీమళ్లీ... సరే మే మడిగిన ప్రశ్నలకు జవాబు చెప్పకపోయినా పర్వాలేదు ఈ కాగితాల్మీద సంతకం పెట్టేయండి చాలు మిమ్మల్నొదిలేస్తాం"

లెనిన్ చెబుతున్నాడు...

లెనిన్ వాసంతుల ఇల్లనబడే ఒకటిన్నర గదిలో... కావేరీ సుజాతారెడ్డీ నేనూ... గోడకి జారగిలి కావేరి ఒళ్లో దిండుతో... కళ్లుమూసుకుని... సుజాత పులుసుకి పోప్పెడ్తో... రెడ్డి మూడు గ్లాసులూ మత్తుతో నింపుతో... వాసంతి నీర్సంగా... వ్యాంగో బొగ్గుగని పనివాళ్ల బొమ్మలాగా...

విస్కీ చప్పరించి

"వాడు మళ్లీ రాత్రి బాగా పొద్దుపోయింతర్వాత ఫుల్‌గా వచ్చాడు... వచ్చీరాంగానే..." లెనిన్ స్వరానికి ఆనకట్ట

"ఆపేయ్" వాసంతి హోరు...

"ఆపెయ్ ఆ లంజాకొడుకు గురించికోమాట మాట్లాడొద్దు ఆపేయ్... ఆపేయ్... ఆ...పే...య్" తుఫాను లాంటి ఆయాసం కావేరి అమాంతం లేచి వాసంతిని కావులించుకుంది... ఓ చేత్తో వాసంతి భుజం తడుతోంది "వాసూ... వాసూ...ప్లీజ్ వాసూ..." తన కళ్లనిండా దుఃఖాకాశం... యింకో చేత్తో లెనిన్‌ని ఆపుఅన్నట్టు వారిస్తూ...

ఒక వాసంతి మేఘం...

ఒక కావేరి జల్లు...

ఒక సుజాత వీవన

ఒక లెనిన్ గర్జన

ఒక రెడ్డి ఝుం ఝు

ఒక నేను... ఆ హోరులో...

** ** **

ఓ క్యాలెండరు కాగితం చినిగి

# అల్ఫా టీ స్టాల్ - ఓ మానవీయ హత్య

(17వ పేజీ తరువాయి)

లా స్టూడెంట్లు... పీ.ఎచ్.డీలూ... ఎం.ఫిళ్లూ... లెక్చరర్లూ... జులాయిలూ కుదించుకుపోయిన మహానగరం... ఘనీభవించిన చైతన్యం...

రాజకీయాలూ... రంకులూ

కవిత్వాలూ... కల్పనలూ... వాగ్వివాదాలూ.. కొండకచో ముష్టి యుద్ధాలూ...

ఆరోజున లెనిన్తోపాటు కావేరి...

బైజాన్టేన్ ఆర్కిటెక్చర్ గురించి నే మాట్లాడ్తోంటే... మధ్యలో ఆపి ఇంప్రెషనిష్టులూ పోసింప్రెషనిష్టులూ... తులూస్ లోత్రెక్ కురచదనంలోంచి వచ్చిన కళా... రంగులూ గురించి మాట్లాడిన కావేరి... నన్ను కకావికలు చేసి నన్ను దొంగిలించిన కావేరి... కోసం ఆల్ఫా టీస్టాల్‌లో...

కింద అవే జిడ్డోడుతున్న సమోసాలూ... చాయ్

పైన దొంగబారూ హైదరాబాదీ బిర్యానీ...

అనహనం నన్ను జయించి బయట ఫుట్‌పాత్ మీదకి లాక్కొచ్చింది. ఎదురుగా సినెమా పోస్టర్ పెద్ద ఫార్స... 'భూకైలాస్' పోస్టర్... దానికింద పాత పోస్టరులోంచీ ఎవర్తో రొమ్ము కనబడ్తోంది... నిజమే భూకైలాసం... త్రికోణ మధ్యగతం...

"ఏంవోయ్ రవుడీ అమ్మాయిలకోసం లైనేస్తున్నావా?"

"కవీ!"

"పదపద నీ ఫ్లాట్‌కెళ్దాం. నిజంగా వియ్‌గో మెక్సికన్ టునైట్, ఆర్ షల్ వియ్ గో చైనీస్?... మలయాలీ బాంటుందా?"

ఆడరౌడీ...

ఫ్లాట్ తాళం తీసి లోపలికడుగు పెట్టగానే నన్ను కమ్మేసిన హార్మటాన్... పనసతొనలు... పాలమీగడా... తేనె... కస్తూరి... జవ్వాది... కవీ... కవీ... కావలించుకున్న ఎద ఎగసిపడ్తోంది...

చిన్నగా ఎక్కిళ్లు...

"కవీ?"

నందివర్ధనాల కళ్లనిండా... కన్నీళ్లు...

"ఏమైందే పిచ్చీ?"

ఓ అరనిముషమాగి కర్చీఫ్‌తో మొహం తుడ్చుకుని... హ్యాండ్బేగ్‌లోంచి తెలుగు దినపత్రిక జోనల్ ఎడిషన్ పేపర్ తీసి చేతికిచ్చింది... మొదటి పేజీలోనే...

'సీఐ్యై దారుణ మరణం' అన్న టైటిల్ భయంకరంగా ఛిద్రమైన ఓ మృతదేహం ఫోటో...

అర్థంకానట్టు చూసా కావేరి వేపు...

"చదువు" అంది.

"అవుట్ పోస్ట్ సీఐ్యై రంగరాజు తప్పతాగిన స్థితిలో స్థానిక ఎమ్మెల్యే ప్రముఖ కాంట్రాక్టరూ అయిన ప్రభాకర్ గారి ఫాంహౌస్ కమ్ గెస్ట్‌హౌస్‌లోకి అర్ధరాత్రి ప్రవేశించడంతో... గొలుసులు విప్పేసుంచిన పహరా డాబర్‌మన్ కుక్కలు నాలుగు అతని మీదపడి చీల్చి ఛిద్రం చేసాయి. ట్రాన్స్‌ఫర్ కోసం రెకమెండ్ చేయించుకుందామని ఎమ్మెల్యేగారి గెస్ట్‌హౌస్‌లోకి ప్రవేశించుంటాడని భావిస్తున్నారు. కానీ బాగా మద్యం సేవించి వుండడంవల్ల సమయా సమయాలు గమనించక అర్ధరాత్రి ఫాంహౌస్‌లోకి ప్రవేశించి వుండవచ్చని భావిస్తున్నారు. డిసీపీ గౌడ్‌గారు ఇది ఆత్మ హత్యా సదృశమని పేర్కొన్నారు. ఎమ్మెల్యే ప్రభాకర్ తీవ్ర విచారాన్ని వెలిబుచ్చుతూ రంగరాజు కుటుంబానికి ఏభైవేల రూపాయలు తన వంతు సహాయంగా ప్రకటించారు. వివరాలు 11వ పేజీలో"- ఒక్కసారి నాకు మొత్తం పిక్చర్ కళ్లకు కనబడింది.

"వీడేకదూ కవీ వాసంతినీ...?"

అవునన్నట్టు తలూపింది మళ్లీ కళ్లు తుడ్చుకుంటూ....

ఎమ్మెల్యే ప్రభాకర్ కావేరి బాబాయి... యస్ అయ్ గాటిట్‌నౌ... నిన్న రెడ్డీ సుజాతీ కావేరీ కలవడం... యస్.. వాటె బ్రిలియంట్ ప్లాన్... కావేరిని గట్టిగా కావలించుకుని- "నీ తల్లో పుట్టిందేనా యిదీ?" అడిగా...

"హిచ్‌కాక్ థర్టీన్ మోర్ స్టోరీస్ దేవుంట్ లెట్ మీ టుడూ ఆన్ టీవీలోంచి చదివీ..." నవ్వింది... పిచ్చిగా... మళ్ళీ ఒక్కసారి కళ్లు జేగురు అయ్యాయి.

"ఆ లంజకొడుకు ఆరోజును వాసంతిని... నీకు చెప్పలేను... వాడు ఛావాల్సిందే.. అదీ ఇలాంటి ఛావే థ్యూ"- "కంగ్రాట్స్ కవీ"

"థాంక్యూ మై మ్యాన్"

ఆప్యాయంగా ఆ ఉప్పటి బుగ్గను చప్పరించా... రెండు దేహాల సరిహద్దులకీ కలిసి ఒకే జెండా ఎగిరి రెపరెపలాడింది. ●

# వెంకోజీ తమాషా



**చ**దువుకొనే రోజుల్లో ప్రభుత్వ ఉద్యోగాల కోసం వెంకోజీ పోటీ పరీక్షలు రాసే వాడు. అందులో దాదాపుగా అవును, కాదు అనే తరహా ప్రశ్నలే ఉండేవి. ఒకసారి పరీక్ష రాయడానికి వెంకోజీ పరీక్ష హాల్‌లోకి వెళ్ళాడు.

వెంకోజీకి పరీక్షా పత్రాన్ని ఇచ్చాడు ఇన్విజిలేటర్. వెంటనే వెంకోజీ జేబులో నుంచి ఒక నాణాన్ని బయటికి తీసి టాస్ వేయడం మొదలుపెట్టాడు. బొమ్మ పడితే అవును, బొరుసు పడితే కాదు అని టిక్కులు పెట్టాడు.

అర్థగంటలో వెంకోజీ ప్రశ్నాపత్రాన్ని పూర్తిచేసి, అందరికంటే ముందరే తను సమాధానాలు రాసినట్లు ఫీలవుతూ దిక్కులు చూడటం మొదలుపెట్టాడు.

పరీక్ష ఇంకో అయిదు నిమిషాల్లో ముగుస్తుందనగా నాణాన్ని కాలికింద వేసి తొక్కుతూ, చెమటలు కక్కసాగాడు.

ఇన్విజిలేటర్‌కి ఇదంతా చాలా వింతగా అనిపించి వెంకోజీని సమీపించి ఏమయింది అని ప్రశ్నించాడు. నేను అర్థగంటలోనే సమాధానాలు పూర్తి చేశాను సార్. కాని ఇప్పుడు మళ్ళీ వాటిని చెక్ చేసుకుంటుంటే ఇది తప్పు చెబుతోంది అంటూ కోపంగా నాణాన్ని మరింతగా నేలకేసి తొక్కసాగాడు.

** ** **

**ఒ**కసారి హైదరాబాద్‌లో అంతర్జాతీయ సదస్సు జరిగింది. అందులో వివిధ దేశాలకు చెందిన ప్రముఖులు పాల్గొన్నారు. ఆ తరువాత తాజ్‌హోటల్‌లో డిన్నర్‌కు వెళ్ళారు. అక్కడికొచ్చిన ప్రతినిధులు తమతమ దేశాల గురించి గొప్పలు చెప్పుకుంటున్నారు.

"మేం అంతరిక్షం నుంచి దూసుకువచ్చే యుద్ధ రాకెట్‌ను తయారుచేశాం" అన్నాడు గొప్పగా ఒక రష్యన్.

"మేం నమ్మం" అన్నారు మిగిలిన వాళ్ళు.

అంతరిక్షం అంటే అంతరిక్షం కాదు, రెండు సెంటీమీటర్ల కిందినుంచి వెళుతుంది అన్నాడు ఆ రష్యన్.

వెంటనే ఓ అమెరికన్ లేచి "మేం సముద్రపు నేలమీద వెళ్ళే జలాంతర్గామి తయారుచేశాం" అని చెప్పాడు.

"మేం నమ్మం" అన్నారు మిగిలిన వాళ్ళు యథావిధిగా-

"అంటే పూర్తిగా సముద్రపు నేలకాదు.



నీళ్ళకు రెండు మీటర్ల ఎత్తు నుంచి" అన్నాడు అమెరికన్.

ఆ సమావేశానికి వచ్చిన మన వెంకోజీకి ఏంచెప్పాలో తోచలేదు. కొంచెంసేపు ఆలోచించి "మా దేశంలో మేం ముక్కుతో అన్నం తింటాం" అన్నాడు.

అందరూ ఆశ్చర్యపోయి నోరు తెరుచుకున్నారు.

ముక్కుతో అంటే ముక్కుతో కాదు, కొంచెం రెండు సెంటీమీటర్ల కింద నుంచి!

- గోవర్ధనం కిరణ్‌కుమార్


## ఎవరు కోటీశ్వరులవుతారు?
(ఎంట్రీఫీజులేదు)

| | | |
|---|---|---|
| 6 | 11 | 4 |
| 5 | 7 | 9 |
| 10 | 3 | 8 |

| | | |
|---|---|---|
| | | 5 |
| | 8 | |
| 11 | | |



ప్రత్యేక అవార్డు : మారుతికారు 800సిసి, మోటారు సైకిలు, చేతక్ స్కూటర్, కలర్ టివి, ఫ్రిజ్, ఎయిర్ - కూలర్, వాషింగ్‌మెషిన్, సంతృప్తికరమైన బహుమతి : కెమేరా, టు-ఇన్-వన్, ఫాన్స్, గోల్డ్‌చైన్, చీరలు, రిస్ట్ వాచ్ MB&HP సిస్టం కింద ఇవ్వబడతాయి.

శాంపిల్ ప్రకారం 9 ఖాళీ చతురస్రాకారం గీయండి. 5 నుంచి 13 అంకెలు వాడుతూ ఎటుకూడినా 27 వచ్చేలా చూడండి. ఒక అంకెను ఒకసారి మాత్రమే వాడాలి. మీ ఎంట్రీని పోస్టుకార్డు/ఇన్‌లాండ్/ ఎన్వలప్ పై ఆర్డినరి పోస్టుద్వారా 10 రోజుల్లోగా పంపండి. మొదటి 20 ఎంట్రీలకు 10 గ్రాముల బంగారు నాణెం ఇవ్వబడుతుంది. (భారత ప్రభుత్వం క్రింద నమోదైనది)

**Add: RAJ GROUPS (T/10) P.O. ARARIYA R.S.-854 312**

The publication will not be held responsibble for any kind of dispute.